సాక్షి
అమరావతి
గురువారం । 17 । మార్చి । 2022

# ఉత్సాహంగా జూడో టోర్నీ

వన్‌టౌన్ (విజయవాడ పశ్చిమ): పొట్టిశ్రీరాములు చలవాది మల్లికార్జునరావు కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో జేఎన్‌టీయూ కాకినాడ అంతర్ కళాశాలల జూడో మెన్ అండ్ ఉమెన్ టోర్నమెంట్, విశ్వవిద్యాలయ టీం ఎంపిక కార్యక్రమాలు బుధవారం నిర్వహించారు. కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన ఈ టోర్నమెంట్‌లో జేఎన్‌టీయూ పరిధిలోని వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగా హాజరైన జేఎన్‌టీయూ క్రీడా విభాగ కార్యదర్శి డాక్టర్ జి.శ్యామ్‌కుమార్ పోటీలను ప్రారంభించారు. మిక్ ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన క్రీడా విభాగాధిపతి ఎన్.శౌరయ్య, కృష్ణాజిల్లా క్రీడా విభాగానికి చెందిన జూడో కోచ్ శ్రీనులు పోటీలను పర్యవేక్షించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు పోటీలు జరిగాయి.

**యూనివర్సిటీ టీం ఎంపిక..**

ఎన్ఆర్ఐ ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన ఆర్. అజయ్ (అండర్ 90 కేజీ), పొట్టిశ్రీరాములు చలవాది మల్లికార్జునరావు కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీకి చెందిన పి. జోజేష్ (అండర్ 81 కేజీ), బీఎస్ఎన్ఆర్ సత్యనారాయణ (అండర్ 100 కేజీ)లు విశ్వవిద్యాలయం టీంకు ఎంపికయ్యారు. వీరు ఈ నెల 25 నుంచి కాన్పూర్ ఛత్రపతి సాహుజీ మహరాజ్ యూనివర్సిటీలో జరిగే ఆల్ ఇండియా యునివర్సిటీ పోటీలకు హాజరవుతారని డాక్టర్ శ్యామ్‌కుమార్ చెప్పారు. విజేతలకు కళాశాల అధ్యక్ష, కార్యదర్శులు చలవాది మల్లికార్జునరావు, రావూరి సుబ్బారావు, కోశాధికారి కొత్తమాసు వెంకటేశ్వరరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ రామకృష్ణ బహుమతులు అందించారు.



జేఎన్‌టీయూ జూడో టీంకు ఎంపికైన విద్యార్థులు

# విజయవాడ సిటీ

● తూర్పు ● సెంట్రల్ ● పశ్చిమ

ఆంధ్రజ్యోతి 7

● గురువారం

17 మార్చి 2022

www.andhrajyothy.com




జేఎన్‌టీయూ జూడో టీం

## జేఎన్‌టీయూ జూడో టీం ఎంపిక

**వన్‌టౌన్, మార్చి 16 :** పొట్టి శ్రీరాములు, చలువాది మల్లిఖార్జునరావు కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్, టెక్నాలజీ ఆధ్వర్యంలో బుధవారం జవహర్ లాల్ నెహ్రూ టెక్నాలజీ వర్శిటీ (జేఎన్‌టీయు) అంతర్ కళాశాలల జూడో టీం ఎంపికల్లో జేఎన్‌టీయు టీం ఎంపికయింది. ఎన్‌ఆర్‌ఐ ఇంజనీరింగ్ కాలేజీకి చెందిన ఆర్ అజయ్ (అండర్ 90 కిలోలు), పొట్టి శ్రీరాములు ఇంజనీరింగ్ కాలేజీకి చెందిన పీ.జోజేష్ (అండర్ 81 కిలోలు), బీఎస్‌ఎన్‌ఆర్ సత్యనారాయణ (అండర్ 100 కిలోలు) విశ్వవిద్యాలయ టీమ్‌గా ఎంపికయ్యారు. జేఎన్‌టీయూ క్రీడావిభాగ కార్యదర్శి డాక్టర్ జి.శ్యామ్‌కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని పోటీలను ప్రారంభించారు. జిల్లా జూడో కోచ్ శ్రీను, మిక్ ఇంజనీరింగ్ కాలేజి క్రీడా విభాగాధిపతి ఎన్ శౌరయ్య పర్యవేక్షించారు. ఈనెల 25న కాన్పూర్ ఛత్రపతి సాహూజీ మహారాజ్ వర్శిటీలో జరగనున్న జాతీయ పోటీలో టీమ్ పాల్గొంటుంది. టీమ్‌కు కళాశాల అధ్యక్ష, కార్యదర్శులు చలువాది మల్లిఖార్జునరావు, రావూరి సుబ్బారావు, కోశాధికారి కొత్తమాసు వెంకటేశ్వరరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ రామకృష్ణ క్రీడావిభాగాధిపతి ఎం.విక్టర్ అభినందించారు.

ఈనాడు

విజయవాడ పశ్చిమ

గురువారం మార్చి 17, 2022

## జూడో పోటీలకు జేఎన్‌టీయూ(కె) పురుషుల జట్టు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: నగరంలోని పొట్టి శ్రీరాములు చలువాది మల్లికార్జునరావు ఇంజినీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో బుధవారం జేఎన్‌టీయూ(కాకినాడ) అంతర్ కళాశాలల స్త్రీ, పురుషుల జూడో పోటీల్లో క్రీడాకారులు ఉత్సాహంగా తలపడ్డారని ప్రిన్సిపల్, పోటీల కార్యనిర్వాహక కమిటీ ఛైర్మన్ డాక్టర్ కేవీఎస్ రామకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ప్రతిభగల క్రీడాకారులను వర్సిటీ జట్టుకు ఎంపిక చేశామన్నారు. ఎంపికైన వారు ఈ నెల 25 నుంచి 27వ తేదీ వరకు కాన్పూర్‌లోని ఛత్రపతి సాహోజీ మహరాజ్ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో జరిగే అఖిల భారత అంతర్ విశ్వవిద్యాలయాల జూడో ఛాంపియన్‌షిప్‌లో తలపడతారన్నారు. కళాశాల కరస్పాండెంట్, కార్యదర్శి రావూరి సుబ్బారావు, అధ్యక్షుడు చలువాది మల్లికార్జునరావు, కోశాధికారి కొత్తమాసు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. పోటీలు, వర్సిటీ జట్టు ఎంపికకు పరిశీలకునిగా వర్సిటీ స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి డాక్టర్ జి.శ్యామ్‌కుమార్, ఎన్.శౌరయ్య (పీడీ, మిక్ కళాశాల, కంచికచర్ల), ఇ.శ్రీను (కోచ్, డీఎస్‌ఏ, కృష్ణా) వ్యవహరించారు. ఎంపికైన వారి వివరాలు. ❖ 90 కిలోల విభాగంలో ఆర్.అజయ్ (ఎన్ఆర్ఐ ఇంజినీరింగ్ కళాశాల, ఆగిరిపల్లి), 81 కిలోలు- పి.జోజేష్, 100కిలోలు- పీఎస్ఎన్ఆర్ సత్యనారాయణ (పొట్టి శ్రీరాములు, చలువాది మల్లికార్జునరావు ఇంజినీరింగ్ కళాశాల, విజయవాడ).